

18వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 8 జనవరి 2025 పేజీలు 11


## శేరిలింగంపల్లిలో

# పర్యటించిన మేయర్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలను పరిశీలించారు. సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మియాపూర్ డివిజన్ లో ఏంజెఎం పార్క్, మయూరి నగర్, మక్త పెద్ద కుడి చెరువు అలాగే పటేల్ చెరువు అవుట్ లెట్, చందానగర్ భవనీపురం నాలాను పరిశీలించారు. అనంతరం శేరిలింగంపల్లి కూరగాయల మార్కెట్ ఆర్ యు బి లింగంపల్లి రైల్వే స్టేషన్ ఆఖరిగా గోపీ చెరువును పరిశీలించారు. రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న

మిగతా 2లో

# పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్..పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి ఎల్లప్పుడు తగిన కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ కాలనీలో స్థానిక కార్పోరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రహారీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు,డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,పద్మశాలి టౌన్ షిప్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,కాలనీ ప్రతినిధులు భరత్,చంద్రశేఖర్ రెడ్డి ,మురాలి,గణేష్ శర్మ,జిహెచ్ ఎంసి కాప్రా డీఈ బాలకృష్ణ,ఎఈ కిర్తీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ

# పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో నిర్మిస్తున్న కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి భవనాల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండి కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను అధికారులతో కలిసి పద్మారావు గౌడ్ మంగళవారం తనిఖీ చేశారు. నిర్మాణం పనుల్లో భాగంగా కొత్తగా నిర్మిస్తున్న స్లాబ్ నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.12 కోట్లతో నిర్మిస్తున్న సీతాఫలమండి కుట్టి వెల్లోడి ప్రభుత్వ హయాంలో ప్రత్యేక అనుమతులు సాధించామని, నిర్మాణం పనుల్లో నాణ్యతకు ప్రాముఖ్యతను కల్పించి వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్పొరేటర్ సామల మేమ, వైద్య శాఖ ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో

# విస్తృత ప్రచారం కల్పించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగుల కు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను మంత్రి అందచేశారు. రాష్ట్రంలో జిల్లా, క్షేత్ర స్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందచేయడం వలన ఎప్పటికప్పుడు కార్యక్రమ ఫోటో వార్తలు మీడియాకు సులువుగా అందించవచ్చునని కమిషనర్ డాక్టర్ హరీష్ తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటాయని కమీషనర్ పేరొన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటు ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా. హరీష్, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డప్పుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తాం

**● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ● ఊ వంద డప్పులతోనే వెళ్తున్నాం లక్ష డప్పులతో హైదరాబాద్ వస్తాం**




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : వేల గొంతులు లక్షల డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పది జిల్లాల రథయాత్ర కార్యక్రమం ప్రారంభమై ర్యాలీగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్దకు చేరుకుంది .ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృా ఎష్ణ మాదిగ జెండా ఊపి ఈ ప్రచార రథాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లు బడమ తిప్పకుండా మాదిగ జాతి రాజి లేని పోరాటం చేసిందన్నారు. ఈ పోరాట ఫలితంగా వర్గీకరణ ప్రక్రియ తుది దశకు చేరిన సందర్భంలో అమలులోకి తీసుకువచ్చేల చేసి అంతిమ ఘట్టాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత మాదిగ కళా నేతలే తీసుకోవాలని అన్నారు. అందుకోసం 30 ఏళ్ల ఉద్యమానికి 30 రోజులు సమయాన్ని కళాకారులంతా కేటాయించి ప్రజల్లోకి వెళ్లి చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.దేశమంతా ఎస్సీ వర్గీకరణ న్యాయమని మద్దతు తెలుపుతున్న మాల సామాజిక వర్గాల్లోని స్వార్ధపరులు మాత్రం పట్టు విడవకుండా కుట్రలు కుతంత్రాలు చేస్తూ సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులకు ధన బలం, రాజకీయ బలం మీడియా బలం ఉందని అన్నారు. అందువల్లనే ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ప్రభుత్వానికి అడ్డు తగులుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కుట్రలకు డప్పుతోనే దీటైన సమాధానం చెప్తామని అన్నారు. వేల గొంతులు లక్షల డప్పులతో వర్గీకరణ వ్యతిరేకులను ఓడించి తీరుతామని అన్నారు. ఫిబ్రవరి 7న ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు సంకకు డప్పును వేసుకొని దండోరా మోగిస్తూ హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో దండోరా మోగించక తప్పదని హెచ్చరించారు.వంద డప్పులతో ప్రజల్లోకి వెళ్తున్నామని ఫిబ్రవరి 7న లక్షల డప్పులతో హైదరాబాద్ కు తిరిగి వస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ మేధావి డాక్టర్ పృాఎథ్వీరాజ్ యాదవ్, ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న, ప్రముఖ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, కళా నేతలు దరువు ఎల్లన్న, అశోక్, నలిగంటి శరత్ మచ్చ దేవేందర్, గుడిపల్లి రవి, పాటమ్మ రాంబాబు, వాణి, ఇస్మాయిల్, గజ్జల అశోక్ డప్పు స్వామి రామచ భరత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, సోమరావు మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వర్సిటీకి ఎక్స్ లెన్స్ అవార్డు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలం గాణాలోని అన్ని విశ్వవిద్యాలయాల కన్నా విభిన్నమైనది. తెలుగు భాష, సాహిత్యం, లలిత కళారంగాల విశ్వవిద్యాలయంగా గుర్తింపబడి విద్యారంగంలో ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని పొందింది. మంగళవారం నోవాటెల్ హోటల్ లో హైబిజ్ టీవీ వారు నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డు 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన శాంతా బయోటెక్ అధినేత డా.వర ప్రసాౖరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు పురస్కారాన్ని అందుకొని ప్రసంగిస్తూ.. సంప్రదాయ విశ్వవిద్యాలయంగా తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాష, సంస్కృాఎతిని విశ్వవ్యాప్తం చేయాలనే కృా ఎతనిశ్చయంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని విద్యారంగ నిపుణులు సలహాలతో ప్రణాళికలను రూపొందించుకొని మరింత కృాఎషి చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య హనుమంతరావు, మల్లారెడ్డి, విద్యాపీఠ్ వైస్ చైర్పర్సన్ డా.సిహెచ్. ప్రీతిరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు డా. బూర నర్సయ్యగౌడ్, నగరంలోని ప్రముఖ విద్యారంగ నిపుణులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**● కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు దిగడం సరికాదు ● ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి ● బిజెపి ఆఫీస్‌పై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలి ● బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చెన్నమనేని స్రవంతి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్:తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తూ రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి ఓ ప్రకటనలో ఖండించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలతో కలిసి దాడికి పాల్పడిన ఘటనను చెన్నమనేని స్రవంతి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాడ్లు, కర్రలతో బిజెపి కార్యాలయానికి వస్తున్నారనే సమాచారం తెలిసినా, దాడికి పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం దారుణమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకే పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని చెన్నమనేని స్రవంతి మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు పాల్పడటం ప్రమాదకరమన్నారు. ఇలాంటి రాజకీయాలకు బిజెపి పూర్తి వ్యతిరేకమని తెలిపారు. బిజెపి కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. ఈ దాడులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పూర్తిబాధ్యత వహించాలని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా దాడికి పాల్పడిన వారిని గుర్తించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్రవంతి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు దిగడం ఏమాత్రం సరికాదని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించలేక, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రభుత్వ అసమర్థ వైఖరిని, మోసపూరిత విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పోరాటం చేస్తున్న కారణంగానే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. హింసాత్మక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ రాజకీయ సమాధికి గోతులు తవ్వుకున్నట్లేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు, దౌడులు, దౌర్జన్యాలకు బీజేపీ కార్యకర్తలు భయపడరనేది గుర్తుపెట్టుకోవాలని చెన్నమనేని స్రవంతి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడు తూ, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు బిజెపి మరింత ఉధృాఎతంగా పోరాటం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# శేరిలింగంపల్లిలో పర్యటించిన మేయర్

**మొదటి పేజీ తరువాయి :**అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదిగిన పనిని పూర్తి చేయాలని ఆదేశించారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపధకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృాఎద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను పరిశీలించి రోడ్డు వైడ్నింగ్ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగ నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడ్నింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిళ్ల డివ్యూటీ కమిషనర్లను ముకుంద రెడ్డి, మోహన్ రెడ్డి ఈ ఎన్ సీ భాస్కర్,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్,ఈఈ దుర్గా ప్రసాద్, ఈఈ రాజు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో ఉన్న మాదిగ డప్పుతో కదలి బయటికిరా మాదిగ

**లక్ష డప్పులు... వేల గొంతులు'ను విజయవంతం చేయాలి గాయకులు ఏపూరి సోమన్న, ఎన్వై అశోక్**




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ఫిబ్రవరి 7 తారీఖున నిర్వహించే లక్షడప్పులు.. వేల గొంతులు కార్యక్రమానికి లక్షలాదిగా మాదిగ, మాదిగ ఉపకు లాలు తరలి రావాలని వక్తలు పిలుపునిచ్చారు. మాదిగల హక్కుల అభివృాఎద్ధి ఐక్యత జేఏసీ సనత్ నగర్ నియోజకవర్గం అధ్వర్యంలో బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని బోలక్పూర్ ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూని టీహాల్లో అసోసియేషన్ సభ్యుల సారథ్యంలో సన్నాహాక సమావేశం తో పాటు జేఏసీ ఆత్మీయ కలయిక సమావేశం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు ఏసూరి మహేష్, పుల్లూరి మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ గాయకులు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వై అశోక్, ఎమ్మార్పీఎస్ సనత్నగర్ ఇన్చార్జి నర్సింహ, కే.ఎం క్రిష్ణ, రాగటి సత్యం, డాక్టర్ శివకుమార్ లాల్, ఎస్.ఆర్ మల్లేష్, ఎస్.రాజు, తదితరులు మాట్లాడారు. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ వర్గీకరణ ద్వారా దళితుల్లోని 59 కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. కోర్టులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కులసంఘాలు, యావత్తు సమాజం ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినా కొంత మంది స్వార్ధ పరశక్తులు అడ్డుకుంటున్నారని మండి పడ్డారు. అంతకు ముందు గాయకులు ఏపూరి సోమన్న, ఎన్.వై అశోక్ అలపించిన పాటలు సభికులను ఉర్రూతలూగించాయి. ప్రతి ఇంటి మాదిగ బిడ్డ ఇంటికొక డప్పు పాల్గొనాలని. ఇంట్లో ఉన్న మాదిగ బయటికి కదలిరా మాదిగ అని నినాదాన్ని బలంగా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్ కుర్మా లక్ష్మీపతి, రాంబాబు, బొడ్డు మహేష్, కుర్మ మహేందర్, దేవేందర్, విజయ్ శంకర్, మాచర్ల ప్రభాకర్, శంకర్, రవి, రాపాక అశోక్, పి. చంద్రశేఖర్, వందలాది మాదిగ బిడ్డలు స్థానికులు హాజరయ్యారు.



# కూకట్‌పల్లి మెట్రో స్టేషన్‌కు ఓమ్ని హాస్పిటల్‌గా నామకరణం

- మెట్రో రైలు ప్రయాణించే వారికి 399 రూపాయలతో హెల్త్ ప్యాకేజ్
- మెడికల్ ఎమర్జెన్సీ టైంలో చేయాల్సిన పనుల పైన ప్రత్యేక శిక్షణ తరగతులు
- ఇంకార్, ఓమ్ని హాస్పిటల్స్ చైర్మన్, సూర్యనారాయణ రెడ్డి,
- మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిబి రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మెట్రో రైలు లో ప్రయాణించే వారికి 399 రూపాయలతో కూడిన ఈసీజీ, చెస్ట్ ఎక్స్ రే, సిబిపి, ఆర్.బి.ఎస్ డాక్టర్ కన్సల్టెంట్ తో కూడిన హెల్త్ ప్యాకేజీ ను అందిస్తున్నట్లు ఇంకార్ సంస్థ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. అలాగే హైదరాబాద్ మెట్రో రైల్లో ప్రయాణించే ప్రయాణికులకు మెట్రో అధికారులు ఓమ్ని హాస్పిటల్స్ యాజమాన్యం సంయుక్తంగా రాయితీలు కల్పించనున్నట్లు చెప్పారు. మంగళవారం కూకట్ పల్లి ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో మెట్రో స్టేషన్లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిబి రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులతో పాటు సంస్థ పనిచేసే కార్మికులకు పలు రకాల సేవలు అందించేందుకు ముందుకు వచ్చామని చెప్పారు. అలాగే ఇక నుండి కూకట్ పల్లి మెట్రో స్టేషన్ కు సంబంధించి ఓమ్ని హాస్పిటల్స్ కూకట్ పల్లిగా నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. మెట్రో రైల్ సంస్థ లో పనిచేసే ప్రతి ఒక్కరికి తమ ఆసుపత్రి తరవున మెడికల్ ఎమర్జెన్సీ టైంలో చేయాల్సిన పనులపైన ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తామని అన్నారు. ఈరోజు నుండి మెట్రో సంస్థతో తాము కూడా ఒక భాగంగా నిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్రో రైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్, చీఫ్ స్టాటజీ ఆఫీసర్ మురళి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ లోకేష్, ఓమ్ని గ్రూప్ డైరెక్టర్ పూర్ణిమ రెడ్డి, ఓమ్ని హాస్పిటల్ సీఈవో దుర్గేష్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అంకిత్ షా, యూనిట్ హెడ్ మెడికల్ సూపర్డెంట్ డా.వారీస్, జీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు కంటిచూపులేని ఇద్దరు కూతుళ్ళకు కంటి పరీక్షలు చేయించిన డి.ఎం.హెచ్.ఓ. జె. వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బాగ్‌లింగంపల్లికి చెందిన శ్యామల,అంజి దంపతులకు ఇద్దరు కూమార్తెలు అయిన గాయత్రి (7),అంజలి (5),బాబు(1)లు సంతానం వీరిలో ఇద్దరు కూతుళ్ళు ,పుట్టుకతోనే వారు కంటి చూపు లేకుండా పుట్టినారని,ఈనెల 6వ తేదిన శ్యామల తన ఇద్దరు కూతుళ్ళను తీసుకుని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిగారినికల్సి సమస్యను విన్నవించిందని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జె. వెంకటి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు తమ వైద్య సిబ్బంది ప్రత్యేకంగా కింగ్‌కోఠిలోని సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డా. సాయిబాబా యాదవ్‌వద్దకు మంగళవారం తీసుకె ళ్ళగా, అందుకు ఇక్కడి డాక్టర్‌గారు పరీక్షించి, సరోజినీదేవి కంటి ఆసుపత్రికి తీసుకెళ్ళమని సలహా ఇవ్వడంతో, తమ వైద్య సిబ్బంది ప్రత్యేకంగా వారిద్దరి ప్రభుత్వ వాహనంలోనే, కంటి ఆసుపత్రికి తీసుకెళ్ళి, అక్కడి డాక్టర్లకు చూయించిన,వారిద్దరిని పరీక్షించిన అక్కడి వైద్య నిపుణులు బుధవారం ఇద్దరు ఆడ పిల్లలకు పరీక్షలు నిర్వహించి,వైద్య చికిత్స అందించేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా.జె.వెంకటి తెలిపారు.

# బృందావన్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని బృాఎందావన్ కాలనీలో మంగళ వారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్ధానికు లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ...తమ కాలనీ ఏర్పడి నప్పటి నుంచి సమస్యలు అలాగే అపరిష్కృాఎ తంగా ఉన్నాయన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు,నాలా సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనేక సమస్యలతో కునారిల్లుతున్న తమ కాలనీని మరింత అభివృాఎద్ధి చేయాలని స్ధానికులు, కార్పొరేటర్ ని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ...మీ కాలనీ సమస్యలను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీల దృాఎష్టికి తీసుకుని వెళ్ళి, వారి సహకారంతో నిధులు తీసుకుని వచ్చి ఆయా సదుపాయా లు కల్పిస్తానని హమీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు ఝాన్సీ, వెంకట రమణ, సావిత్రి , ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిఎన్‌జిఓ సెంట్రల్–హైదరాబాద్ జిల్లా– సిటీ–భాగ్యనగర్ డైరీ అండ్ క్యాలండర్‌ల ఆవిష్కరణ కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్,హైదరాబాద్ జిల్లా ,హైదరాబాద్ సిటీ, భాగ్యనగర్ ఎన్.జి.ఓ. మ్యాచ్ లిమిటెడ్‌ల 2025 డైరీ అండ్ క్యాలండర్ల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం సాయంత్రం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని లలిత కళాతోరణం ప్రాంగణంలో విశిష్ట అతిథులు,మంత్రులుకల్సి ఆవిష్కరించిన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్, ఏమ్మెల్సీ ప్రొ. కోదండరాం, టి.జి.పి.సి.సి. అధికారి ప్రతినిధి అద్దంకి దయాకర్,టిఎన్‌జిఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)లు పాల్గొని డైరీని,క్యాలండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఏల్లవేళలా ముందుండి ప్రభుత్వ పథకాలను విజయవంతం చేస్తారన్నారు. 2024లో కొత్తగా 8826 జూనియర అసిస్టెంట్లు,426 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు,1056 పారా మెడికల్ సిబ్బందిని నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏ.పి.లో పనిచేస్తున్న కింత మంది ఉద్యోగులను తీసుకువచ్చేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. పెండింగ్‌లోనున్న డి.ఏ.ను, విడుదల చేయాలని,పి.ఆర్.సి.ఇ అమలు చేయాలని, సి.పి.ఎస్.ను రద్దు చేయాలని,ఓ.పి.ఎస్.ను ప్రవేశపెట్టాలని,లైబ్రరీ,అగ్రికల్చర్ మార్కెటింగ్,ఏయిడెడ్ స్కూల్స్,కాలేజీల ఉద్యోగులకు 010 కింద జీతం అమలు చేయాలని,కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలనిజి.ఓ.317 సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు,కార నిర్వాహక, ప్రాథమిక సభ్యులు, కాంట్రక్టు అవుట్ సోర్సింగ్ ,పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.

# మారుతీ నగర్‌లో నీటి వసతి కల్పిస్తా : నీరుగొండ జగదీశ్ గౌడ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మారుతీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తా నని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీశ్ గౌడ్ అన్నారు. మారుతీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు మంగళ వారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో బోర్ నీటి సౌకర్యం కల్పించాలని కోరారు.దీని కోసం బోర్ కు మోటార్, పైప్, ఎలక్ట్రికల్ వైర్ ఏర్పాటు చేయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ మాట్లాడుతూ..తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి అయినా సరే, కాలనీ వాసులు అడిగిన ఆయా సౌకర్యాలు కల్పించి నీటి వసతి కల్పిస్తానని హమీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మారుతీ నగర్ కాలనీ అధ్యక్షులు శంకు, మూర్తి, జయంత్,రాము, శర్మ,సంతోష్,రఘు, అరవింద్,వెంకటేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.



## విజేత



నగర గ్రంధాలయాసంస్థ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి విజయ లక్ష్మి టీఎన్జీఓ క్రీడాపోటీ ల్లో విజేతగా నిలిచారు.మ్యూజికల్ చైర్స్ లో ఈ బహుమతి అందుకున్నారు. **– ముషీరాబాద్ మేజర్ న్యూస్**

**IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE,**
**CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O. S. No. 5323 of 2024**

Between:
**1) Shobha Rani Kedia,** W/o. Late. Dinesh Kumar Kedia, Aged about 54 years, Occ: Housewife, R/o. 4-1-1236/5, King Koti, Abids, Hyderabad-500001.
**2) Disha Gupta,** D/o. Late. Dinesh Kumar Kedia, Aged about 33 years, Occ: Housewife, R/o. 8-2-293/82/L/342/A/B, Road No.12, MLA Colony, Khairatabad, Hyderabad-500034.
**3) Mrinali Kedia,** D/o. Late. Dinesh Kumar Kedia, Aged about 30 years, Occ: Housewife, R/o. 4-1-1236/5, King Koti, Abids, Hyderabad-500001.
**4) Vedant Kedia,** S/o. Late. Dinesh Kumar Kedia, Aged about 26 years, Occ: Business, R/o. 4-1-1236/5, King Koti, Abids, Hyderabad-500001. ...Plaintiffs

**AND**

**1) The Tahsildar,** O/o. The Mandal Revenue Office, Nampally, Hyderabad - 500001.
**2) All Concerned.** ...Defendants

To,
**All Concerned.**

This is to inform General Public that the above Plaintiffs have filed the above suit seeking Declaration of Plaintiffs as Legal Heirs of Late. Dinesh Kumar Kedia who died on 27-05-2019. The said case is posted on **24-01-2025 at 10:30 A.M.** If anyone has objections in the said matter, he/she/they may appear before the above said Hon'ble Court on **24-01-2025** at 10:30 A.M. and put forth his/her/their objections, failing which the matter shall be proceeded as per law.

**( BY ORDER OF THE COURT )**
Sd/- **P. Kavya,** Advocate.
Contact No.+91-9963083400

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: L.B NAGAR
O.S No 948 of 2024

Between:-
Smt. Smt.Gangaraju Rukmini & 2 others ...Plaintiffs
AND
To Whom So Ever It May Concern and another ...Defendants

To
Whom So Ever It May Concern,

The Plaintiffs had filed 0.S No. 948 of 2024, against the Defendants, for obtaining seeking declaration in favour of the Plaintiffs, declaring them to be the legal heirs/successors of late Beluguppa Rama Mohan S/o late Rajan Raju who had died on 24/01/2023 with respect to the property as mentioned in Schedule of the plaint in O.S No.948 of 2024, and for other reliefs, before the Hon'ble PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL. METROPOLITAN MAGISTRATE COURT MEDCHAL MALKAJGIRI DISTRICT at L.B Nagar, and the above said O.S No. 948 of 2024, is posted on 04/02/2025, at 10:30 AM for your appearances and counters, if any, before the above mentioned court, otherwise the case will be disposed off on merits.

// By order of the court/ /
Unnam Chaitanya
[TS/ 1895/2021] Advocate
Office at 6-73, Canara Nagar, Near Uppal Bus Depot, Hyderabad -500 098, mobile No. 7207785350

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : డిప్యూటీ మేయర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజికవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ వజ్ర వృష్క్ రోడ్ లో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి సోమవారం కూరగాయల మార్కెట్ నిర్వహణ వలన పేరుకుపోయిన వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులకు చెప్పి తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని, మన చుట్టు ప్రక్కన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని, ఎప్పటికప్పుడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, పరిసరాలు, వివిధ సముదాయాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సుపర్వైజర్లకు, సిబ్బందికి సూచించారు. అదే విధంగా స్థానిక ప్రజలు నెలకొన్న రోడ్ ప్యాచ్ వర్క్ పనులు వంటి పలు సమస్యలు వివరించగా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృఎత రెడ్డి, సైట్ ఇంజనీర్ అరుణ్, ఫీల్డ్ ఇంజినర్ శివ, సూపర్వైజర్లు సురేష్, దశరథ్, సురేఖ, నర్సింగ్ రావు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న సంఘం సేవకులు, వేములవాడ రాజకుమార్

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : గాడ్ సన్ హోలీ స్పిరిట్ డే స్ప్రింగ్ తీయోలాజికల్ యూనివర్సిటీ అమెరికా, ఇండియా అధికారులు ప్రముఖ సంఘ సేవకులు వేములవాడ రాజ్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. రాజన్న సిరిసిల్ల,వేములవాడ కు చెందిన,వేములవాడ రాజకుమార్ కు ముఖ్య అతిథులుగా హాజరయిన సినీ నటులు పృఎథ్వి రాజ్ చేతుల మీదుగా అయిన డాక్టరెట్ అందుకున్నారు, ప్రధానంగా,అనాథ జంటలకు తన ఖర్చులతో వివాహలు జరిపడ మే కాకుండా నీరుపేద విద్యార్థిని, విద్యార్థుల కు దుస్తులు, వుస్తకాలను పంపిని చేశారని, ప్రధానం గా కరోనా విపత్తు సమయంలో, నిత్యావసరాలు, సరుకులు, కూరగాయలు, దుస్తులు, అందించారని, పలు సందర్భాల్లో పేదలకు అన్న దానలు చేసి ఆదుకున్నారని, లాక్ డౌన్ సమయములో మహమ్మారి కరోనా ను కూడా లెక్క చేయకుండా పండ్లు, పాలు, మందులను రాజ్ కుమార్ ప్రజల కు అందించారని,గవర్నమెంట్ విద్యాలయాలలో చదువుకునే విద్యార్థుల విద్యకోసం దహడపడుతూ ధైర్యాన్ని ఇచ్చి ప్రోచ్చాహించారని,పలు హాస్పిటల్ లలో అత్యవసర చికిత్స అందుకుంటున్న రోగులకు రక్తం దానాలు చేయించారని, పలు రక్త దాన శిబిరలు ఏర్పాటు




చేశారని, అందులకు వికలాంగులకు, ఆపన్న హస్తం అందిస్తున్నారని, పలు సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న వేములవాడ రాజకుమార్ ను యూనివర్సిటీ గుర్తించి గౌరవ డాక్టరెట్ అందించడం జరిగిందని అధికారులు వెల్లడించారు.




పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీవీ నరసింహా రావు మెమోరియల్ అవార్డు ను ప్రముఖ అనువాద రచయిత నలిమెల భాస్కర్ కు ప్రధానం చేశారు.ముఖ్య అతిధులుగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ; శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు.పీవీ మనోహర్ రావు; పీవీ ప్రభాకర్ రావు ;సుబ్బీరామిరెడ్డి కేవీపీ రాంచంద్రరావు ; విజయ బాబు పాల్గొన్నారు.మారంశెట్టి అనిల్ కుమార్ ఈ వేడుకను నిర్వహిం చారు.పీవీ ; కాళోజి ల స్మారకంగా ఈ అవార్డును నలిమెల భాస్కర్ కు ప్రధానం చేశారు.: **ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన తప్పని సరి

## శంభీపూర్ క్రిష్ణ





దుందిగల్ మేజర్ న్యూస్ : మహిళల్లో రొమ్ము క్యాన్సర్పై అవగాహన తప్పని సరిగా ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ లోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రాన్యూల్స్ కంపెనీ, ఏఐజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష, అవగాహన శిబిరాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రాన్యూల్స్, ఏఐజీ హాస్పిటల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. మొబైల్ ఉమెన్ క్యాన్సర్ స్క్రీన్ సెంటర్ ను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ సేవలు విస్తరించాలని వారు ఆకాంక్షించారు. తనవంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంటి అరుణ నాగరాజు, కొర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి, భరత్ కుమార్, డియంహెచ్వో డా.రఘునాథ్ స్వామి, గ్రాన్యుల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, ఏఐజీ హాస్పిటల్ డా.ప్రజ్ఞా చిగురుపాటి, సీనియర్ నాయకులు మోర అశోక్, యువ నాయకులు విష్ణు యాదవ్, ఉపాధ్యాయులు రాజేష్, డాక్టర్లు, ఆశా వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై గీతామూర్తి ఆగ్రహం



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : బీజేపి రాష్ట్ర కార్యాలయం ను ముట్టడించి, బీజేపి కార్యకర్తల పై దాడి చేసిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల ను ఉద్దేశించి బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ బీజేపి సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. ప్రశాంతంగా ఎప్పుడూ ఉండే బీజేపి రాష్ట్ర కార్యాల యం పై ఇలా కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి, గాయ పరచడం పిరికి పంద చర్య అని, ఏదైనా ప్రతిఘటించాల్సి వస్తే శాంతి యుతంగా చేసే మార్గాలు ఉన్నాయి , అవి పాటించాలి తప్ప ఇలా భౌతిక దాడి చేయడం అన్యాయం అని , ముఖ్య మంత్రి దీనికి క్షమాపణ చెప్పాలని గీతా మూర్తి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి : బీజేపీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చ మల్కాజిగిరి నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు, మల్కాజిగిరి తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మల్కాజిగిరి కన్వీనర్ కిరణ్ , బిజెపి మేడ్చల్ జిల్లా కో-కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. సంతోష్ కుమార్, చింతకుంట విటోబా, ఓబీసీ జిల్లా నాయకులు శ్రీనివాస్, మనోజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులు నింపే ప్రత్యేకమైన సంవత్సరంగా మారాలి

## లింగాల గంగాధర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ 2025 ఏడాది జీవితంలో వెలుగులు నింపే ప్రత్యేకమైన సంవత్సరంగా మారాలని కోరుకుంటున్నాని 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లింగాల గంగాధర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లింగాల గంగాధర్ కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృఎష్ణ, రామచంద్రనాయక్, మౌలేశ్వరరావు, శ్రీనివాసరాజు (మీసాల రాజు), ప్రశాంత్ రెడ్డి, గిరీష్, కృఎష్ణ, రాజు యాదవ్, మొరంపూడి శ్రీనివాస్, రఘు, రాయల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగంలో సూర్య పత్రిక చురుకైన పాత్ర

## కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రత్యేక వార్త కథనాలతో సూర్య తెలుగు దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతొందుతూ, పత్రిక రంగంలో సూర్య పత్రిక చురుకైన పాత్ర పోషిస్తుందని కౌన్సిలర్ పీసరి కృఎష్ణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్య దినపత్రిక క్యాలెండర్ ను భారతీయ జనతా పార్టీ నాయకులు 17 వార్డు కౌన్సిలర్ పీసరి కృఎష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు పత్రికలు వారధిగా ఉంటూ... సమాజంలో పేరుకుపోయిన రుగ్మతలను రూపుమాపేందుకు కృఎషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెఎన్ఎన్యుఆర్ఎం కాలనీ, ఇందిరమ్మ కాలనీ 19 వార్డు, 20 వార్డు భారతీయ జనతా పార్టీ నాయకులు గోటిక శివ, అందె అశోక్, కాలనీ వాసులు సూర్య దినపత్రిక సూర్య చంద్రరావు, వంశీకృఎష్ణ, చెరుపల్లి గోపాల్, గౌంట్యాల చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# మరింత కష్టపడాలి... సత్వర సేవలందించాలి!

## ఉద్యోగులకు ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ సూచన

## జేఈఏ, టీజీవో, టీఎన్జీవో, ఫైనాన్స్ వింగ్ డైరీల ఆవిష్కరణ





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్, టీజీవో, టీఎన్జీవో, ఫైనాన్స్ వింగ్ డైరీ, టేబుల్ క్యాలెండర్లను ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వినియోగదారులు ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది జలమండలి ఉద్యోగులు, సిబ్బంది అంతా కఠిన పరిస్థితులు ఎదుర్కొని నిలిచారన్నారు. వేసవిలో తాగునీటి డిమాండ్ ను సమర్థంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. జలమండలి ఉద్యోగుల విధి నిర్వహణలో రోజూవారీ సమస్యలను పరిష్కరించే పరిస్థితి ఉందని, ఉన్న శక్తి మొత్తం అందుకే ఖర్చవుతుందని అభిప్రాయపడ్డారు. దీని వల్ల ఇతర పనులపై దృష్టి సారించలేకపోతున్నట్లు చెప్పారు. రోజూవారీ సమస్యల్ని పరిష్కరించే బదులు.. అసలు వాటిని శాశ్వతంగా పరిష్కరించడమే ఉత్తమని యోచించి ఒక డ్రైవ్ మోడ్ లో 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ప్రారంభించిన అనతి కాలంలో ఫలితాలు రావడం ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ వల్ల రోజూ వచ్చే ఫిర్యాదులు 30 శాతం తగ్గినట్లు వెల్లడించారు. దీనిపై ప్రజల్లో మంచి భావన ఏర్పడిందని చెప్పారు. ఈ డ్రైవ్ గురించి గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి సైతం ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. మరో 90 రోజుల పాటు కొనసాగించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అందుకే మరో 90 రోజుల పాటు దీన్ని కొనసాగించనున్నట్లు వునరుద్ఘాటించారు. ఈ సారి వేసవిని ఎదుర్కోవడానికి సైతం సిద్ధంగా ఉన్నట్లు ఎండీ తెలిపారు. సమర్థంగా ఎదుర్కోవడానికి ఫిబ్రవరి 15 నుంచి జూన్ 15 వరకు.. 120 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు వివరించారు. అప్పటి లోపు చేయాల్సిన పనులు, కావాల్సిన సామగ్రిని సమకూర్చుకుని చేస్తామని తెలిపారు. ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు ఉద్యోగులు గతేడాది వేసవిలో సమర్థంగా పనిచేశారని చెప్పారు. ఈ సారి సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్లు స్వామి, అమరేందర్ రెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్, జేఈఏ అధ్యక్షుడు రాజశేఖర్, టీజీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జనరల్ సెక్రటరీ చంద్రజ్యోతి, టీఎన్జీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహేష్ కుమార్, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్‌యుబి నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ

- రూ 30 కోట్ల వ్యయంతో గౌతంనగర్ లో వాజ్ పేయి నగర్, అల్వాల్, -మచ్చబొల్లారలలో 5 ఆర్ యుబీల నిర్మాణానికి చర్యలు
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్ యూబీ నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతంనగర్ రైలుగేటు వద్ద రూ 30 కోట్ల వ్యయంతో ఆర్ యూబీ నిర్మాణానికి సర్వం సిద్ధమైందని, త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయ న్నారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి, జలమండలి ప్రాజెక్ట్, విద్యుత్ తదితర శాఖల అధికారుల తో ఆర్ యూబీ నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..దశా బ్దాల కాలంగా గౌతంనగర్ రైల్వే లైన్ క్రాసింగ్ గేట్ వద్ద తరుచూ రైలుగేటు వేస్తుండటంతో గంటల తరబడి కాలయాపనతో ఆ మార్గంలో పయనించే వేలాది మంది వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య శాశ్వత పరిష్కా రానికి రూ 30 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటు న్నట్లు చెప్పారు.వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పురోగతిని తెలుసు కోవడం జరిగిందన్నారు. అలాగే మల్కాజిగిరి నియోజక వర్గంలోని వాజ్ పేయినగర్, అల్వాల్, మచ్చబొల్లారం తదితర ప్రాంతాలలో సుమారు 5 ఆర్యూబీలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో ఈ పనులు ప్రారంభించాలని ఆయా శాఖల అధి కారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అధికారు లు సమన్వయంతో పని చేసి ఆర్ యుబీ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఎమ్మె ల్యే కోరారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, రైల్వే అధికారులు సీనియర్ డిఈ ఎన్.జగదీష్, ప్రసాద్, ప్రాజెక్టు అధికారులు సుదర్శన్, జిహెచ్ఎంసి అధికారులు ఈఈ లక్ష్మణ్, డిఇ లౌక్య, ఏ ఈ దివ్య జ్యోతి, జల మండలి జిఎం సునీల్, ఏ ఈ నవీన్, విద్యుత్ శాఖ ఏడిఈ చంద్రశేఖర్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# పార్కుల అభివృద్ధికి తగిన కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ లోని పార్కుల అభివృాఎద్ధికి తగిన కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు. మంగళవారం కాప్రా డివిజన్ పరిధిలోని హస్తినాపురి కాలనీలో పార్క్ నిర్మాణ పనులకు స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు అభివృా ఎద్ధి పనుల నిర్మాణానికి 20లక్షల నిధులు కేటాయించి అభివృాఎద్ధి చేసేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ బాలకృాఎష్ణ,ఎఈ సూరజ్,కంటోన్మెంట్ మాజీ వైస ప్రెసిడెంట్ జయప్రకాష్,కాలనీ సభ్యులు,మేడ్చల్ జిల్లా ఏఎంసీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,డైరెక్టర్ పూర్ణయాదవ్,



కాంగ్రేస్ నాయకులు పవన్ కుమార్,పడమటీ మల్లారెడ్డి,బాబురావు,సంతోష్ చారి,రాజన్,యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు అరుణ్ కిరణ్,మనోజ్ కుమార్,అభిరాం తదితరులు పాల్గోన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ముషీరాబాద్ నియోజకవర్గం లోని కవాడిగూడ, ముషీరాబాద్, రాంనగర్ డివిజన్లకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 11 చెక్కులు సీఎంఆర్ 2 ఎల్ఓసి (9 లక్షల) విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ వివిధ డివిజన్ల అధ్యక్షులు, వల్లాల శ్యామ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, వల్లల రవి, కరిక కిరణ్, శివ ముదిరాజ్, కళ్యాణ్ నాయక్, బింగి సతీష్ , రామచందర్, రాములు, టిల్లు, తదితరులు పాల్గొన్నారు. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో ప్రారంభ మైంది. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఆర్పీలు అఖిల, శ్రావణిలు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో కృాఎషి చేస్తున్నారని తెలిపా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు అందచేస్తుందన్నారు. సర్వే కు వచ్చిన సిబ్బంది అర్హులైన వారందరి వివ రాలను తప్పనిసరిగా నమోదు చేయాలని కోరారు. ఈ సర్వేకు వస్తున్న అధికారులకు స్థానికులు సహకరించి ఈ సదవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బాబు, కిషోర్, మోసిన్, సలీం, రంగమ్మ, లక్ష్మి, అక్తర్
తదితరులు పాల్గొన్నారు

## జడ్చర్లలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్-రాష్ట్ర స్థాయి రాజ్య స్టారియ బాల వైజ్ఞానిక ప్రదర్శకు బయలుదేరిన జిల్లా విద్యార్థులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఈనెల 7వ తేదినుంచి 9వ తేదివరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి రాజ్య స్టారియా బాల వైజ్ఞానిక ।ప్రదర్శనకు హైదరాబాద్ జిల్లానుంచి 29 మంది విద్యార్థులు,గైడ్ టీచర్లు బయలుదేరి,ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరివెంట ప్రత్యేకంగా జిల్లా సైన్స్ ఆధికారి సి. ధర్మేందర్‌రావు బస్సులో హైదరాబాద్‌నుంచి జడ్జర్లకు బయలుదేరి వెళ్ళారు. ఇందులో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్‌లో 14 మంది సెలెక్ట్ అయిన విద్యార్థులు, 15 మంది విద్యార్థులు బాల వైజ్ఞానిక ప్రదర్శనకు సెలెక్ట్ అయి వెళ్ళారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ప్రత్యేకంగా (రాష్ట్ర స్థాయి సైన్స్ ఏగ్జిబిషన్‌కు ఏన్నికయి,బయలుదేరిన విద్యార్థులందరికి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉత్తమ ప్రదర్శనచేసి జాతీయ స్థాయికి ఏంపికయి,జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆమె సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ రామకృష్ణ నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు కలిసి పాదయాత్ర చేసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే, శానిటేషన్, శివరేజ్, ఎలక్ట్రికల్ పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అప్లై చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలావరకు లేవని అన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అప్లై చేసుకున్న వాళ్లందరికీ కూడా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే విధంగా చేయాలని సూచించారు. వాటర్ వాల్ దగ్గర లీకేజ్ అవుతుందని వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేయించాలని అన్నారు. అదేవిధంగా సింగల్ ఫేస్ లైన్లో కొన్ని వీధులలో లేవని అక్కడ త్రీఫేస్ లైన్లు మార్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిఓ పాపా గౌడ్, టీజీఎస్పీడీసీఎల్ ఏఈ పీరు నాయక్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, కాలనీల సభ్యులు అల్వాల్ గిరిబాబు, మాచర్ల భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్ ,మధు, ప్రవీణ్, జగదీష్ గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్ రావు, మోహన్ చారి,జగదీష్, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.


# అధునాతన సింథస్ ఆర్ఐఎ2 సిస్టమ్‌తో.. బోన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్స,

## విజయవంతం చేసిన కేర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. రేపాకుల కార్తీక్ వైద్య బృందం



హైదరాబాద్, మేజర్ న్యూస్: 31 ఏళ్ల రోగికి గడిచిన ఎనిమిది నెలల క్రితం అతని కాలి ఎముక విరగడంతో సమీపంలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేశారు. కొన్ని నెలలు గడిచిన అతనికి జరిగిన ఫ్రాక్చర్ సరిగ్గా నయం కాక పోవడంతో కేర్ ఆసుపత్రి మలక్ పేట డా. రేపాకుల కార్తీక్ ఆర్థోపెడిక్ సర్జన్ని కలవడంతో డా. కార్తీక్ వైద్య బృందం అతను టిబియా ఎముక యొక్క నాన్-యూనియన్తో బాధపడుతున్నాడు నిర్ధారణ చేశారు. రోగికి చికిత్స విధానాన్ని తెలిపి ఇప్పటికే ఉన్న ఇంప్లాంట్ను తొలగించి,కాలి ఎముకను స్థిరీకరించడానికి ఇంటర్ లాకింగ్ నెయిల్ని ఉపయోగించి కొత్త శస్త్రచికిత్స చేశారు. ఎముక అంటుకట్టుట యొక్క సాంప్రదాయిక పద్ధతికి బదులుగా, ఇది హిప్ (ఇలియాక్ క్రెస్ట్) నుండి ఎముకను తీసుకోవడాన్ని కలిగి ఉంటుంది, రోగి యొక్క తొడ ఎముక నుండి ఎముక అంటు కట్టుటను సేకరించేందుకు మేము సింథస్ ఆర్ఐఎ 2 వ్యవస్థను ఉపయోగించాం అన్నారు. ఈ సాంకేతికత ఎటువంటి అదనపు కోతలను కలిగి ఉండదు మరియు సమస్యల ప్రమాదాన్ని తగ్గించింది, ఇది సురక్షితంగా తక్కువ బాధాకరమైనదిగా చేస్తుందని డాక్టర్ కార్తీక్ తెలిపారు. బోన్ గ్రాఫ్టింగ్ కోసం భారతదేశంలో సింథస్ ఆర్ఐఎ2 వ్యవస్థను ఉపయోగించడం ఇదే మొదటిసారి. ఇది కనిష్ట ఇన్వాసివ్ టెక్నిక్, ఇది సాంప్రదాయ ప్రక్రియల సవాళ్లను అసౌకర్యాన్ని నివారిస్తుంది, రోగులు వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుందని డాక్టర్ కార్తీక్ జోడించారు. ఈ వినూత్న చికిత్స సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడానికి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించడంలో కేర్ హాస్పిటల్స్ మలక్ పేట యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. అటువంటి అధునాతన పద్ధతులను అవలంబించడం ద్వారా, రోగులు తక్కువ అసౌకర్యం త్వరగా కోలుకోవడం తో సమర్థవంతమైన చికిత్సను పొందేలా చేస్తుందని ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కృష్ణ మూర్తి తెలిపారు.

## క్రిస్టియన్ మైనార్టీ మహిళలు పహిళా శక్తి పథకంకింద ఉచిత కుట్టు మిషన్లకోసం దరఖాస్తు చేసుకోండి-ఇలియాజ్ అహ్మద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీస కార్పొరేషన్ హైదరాబాద్ జిల్లా ద్వారా జిల్లాలోని పేద,నిరుద్యోగులు,అర్హులైన,శిక్షణ పొందిన మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకంకింద ఉచిత కుట్టు మిషన్ల పథకంద్వారా కుట్టు మిషన్లు పొందుటకు అర్హులైన వారు జనవరి,20వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాజ్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ మహిళా దరఖాస్తు దారులు వారి అర్హత ప్రమాణాల ప్రకారం జనవరి,4వ తేదినుంచి 20 తేదిలోగా దరఖాస్తులను సమర్పించాలని, నిరుద్యోగ క్రైస్తవ మనార్టీ మహిళా సంఘం పేద,నిరుపేద, విడాకులు పొందిన,వితతులు,అనాధలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యతల మేరకు ఈ పథకంద్వారా కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు లేదా రెండు అందుబాటులో లేకుంటే ఆదాయ ధృవీకరణ పత్రం, అభ్యర్థి తల్లిదండ్రుల,సంరక్షకుల వార్షిక ఆదాయం రెండు లక్షల తండ్రి తక్కువగా ఉండాలని దరఖాస్తుదారుడి వయో పరిమితి 18నుంచి 55 సంవత్సరాలమధ్య ఉండాలని,వయస్సు రుజువుకు ఓటర్ ఐ.డి.,ఆధార్ కార్డు తప్పని సరి,అని,నివాసన రువుగా ఆధార్‌కార్డు,కుటుంబానికి,ఒక ఇంటికి ఒక కుట్టు మిషన్ ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థి తప్పనిసరిగ్గా ప్రభుత్వంద్వారా టైలరింగ్ కోర్సులో తగిన శిక్షణ పొందాలని, గుర్తింపు పొందిన శిక్షణ సంస్థలు ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని,కనీస విద్యార్హత 5వ తరగతి,గత ఐదు సంవత్సరాల్లో టి.జి.సి.ఎం.ఏఫ్సీనుంచి ఆర్థిక సహాయం దరఖాస్తు స్వీయ డిక్లరేషన్ సమర్పించాలని ఆయన తెలిపారు.

## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను మంగళవారం ఎంఆర్ఓ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ పథకాలు పేదప్రజలకు వరం లాంటివని అన్నారు. ఆ కార్యక్రమంలో కాప్రా మండల తహసీల్దార్ సుచరిత,కార్పొరేటర్లు స్వర్ణరాజు శివమణి,బొంతు శ్రీదేవియాదవ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్,మల్లారెడ్డి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో గ్రాండ్ ఇండస్ట్రియల్ కాన్‌క్లేవ్ విజయవంతం



హైదరాబాద్, జనవరి 2024: బీఎన్ఐ గ్రాండ్ ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామిక సంఘం హాలులో గ్రాండ్ ఇండస్ట్రియల్ కాన్‌క్లేవ్ నిర్వహించారు. ఎంట్రప్రెన్యూర్‌షిప్ 2.0 చాలెంజెస్, ఆపర్చ్యునిటీస్ వే అహెడ్‌పై ప్యానల్ చర్చ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులూ పాల్గొన్నారు. 108 బీఎన్ఐ సభ్యులు నిర్వహించిన ఎక్స్‌పోలో విభిన్న ఉత్పత్తులు, సేవలు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమం వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి, సంబంధాలు పెంపొందించడానికి వేదికగా నిలిచింది.

## మహారాణా ప్రతాప్ జాగృతి మంచ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌: మహారాణా ప్రతాప్ జాగృతి మంచ్ అధ్యక్షులు ఠాకూర్ సురేందర్ సింగ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను బేగంబజార్ భూలక్ష్మి మాతా దేవాలయం చౌరస్తా లోగల మహారాణా ప్రతాప్ విగ్రహంవద్ద లాంఛనంగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈక్యాలండర్ ఆవిష్కరణలో బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఠాకూర్ సురేందర్‌సింగ్ ప్రత్యేకంగా క్యాలండర్ ఆవిష్కరణకు విచ్చేసిన ప్రముఖులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభంలో ముఖ్య అతిధులందరు ప్రత్యేకంగా మహారాణా ప్రతాప్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# పసుపులేటి ఉదారత



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నల్లగొండ మండల శాఖ పెన్షనర్ల భవనంలో తాగునీటి అవసరం కొరకు వాటర్ కూల్ క్యాన్ ను బహూకరించిన తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు వారి తల్లదండ్రుల (పసుపులేటీ నారాయణస్వామి, కమలమ్మ ) జ్ఞాపకార్థం బహూకరించారు. మండల శాఖ అధ్యక్షుడు గజవెల్లి సత్యం , కార్యదర్శి యదా వాసు దేవ్ తదితరులు పాల్గొన్నారు. ఈమేరకు పసుపులేటి ఓ ప్రకటనలో తెలిపారు.

## జగద్గిరిగుట్ట క్షత్రియ సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి జగద్గిరిగుట్ట క్షత్రియ సమాజ్ ఆంగ్ల నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను వివేకానంద నగర్ కాలనీ లోని ఎమ్మెల్యే గాంధీ నివాసంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ సంఘం అధ్యక్షుడు కె హనుమంతరావుని అభినందిస్తూ సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్. ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు కే హనుమంతరావు తో పాటు సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,శ్రీ కాంత్, సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డీ. నాగేందర్ కోశాధికారి జి శివ, అడ్వైజర్స్ ఎం నాగరాజు, డీ. దశరథ్, సభ్యులు బీ రఘు, డి మానిక్, జె లక్ష్మీనారాయణ, రవీందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ గుప్త, రంగారెడ్డి, రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చిన చోట నిర్మిస్తే క్రిమినల్ కేసులు

- కాప్ర మండల తహసీల్దార్ టి సుచరిత
- సర్వేనంబర్ 434లో షటర్లు కూల్చివేత
- సూచికలు తొలగిస్తే క్రిమినల్ కేసులు నమోదు
- అధికారులపై దాడులకు పాల్పడితే జైలుకు పంపుతాం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చిన చోట నిర్మిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్ర మండల తహసిల్దార్ టి సుచరిత హెచ్చరించారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ప్రభుత్వ భూములు సర్వే నంబర్లు 42, 43, 44, 434, 706లలో వెలసిన అక్రమ నిర్మాణాలను జేసిభి యంత్రం సాయంతో గిర్ధవార్లు విజయేంద్ర సాయి, రమేష్‌ల ఆధ్వర్యంలో మంగళవారం కూల్చివేశారు. ఈసందర్భంగా తాహసిల్దార్ టి సుచరిత మాట్లాడుతూ.... అక్రమ నిర్మాణాలను చేపట్టడమే కాకుండా అధికారులపై దాడులకు పాల్పడుతున్న కబ్జదారులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బాలాజీనగర్‌లోని వీఆర్‌ఓ కార్యలయం పక్కన బార్ ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 434 ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డును మాయం చేయడమే కాకుండా రోడ్‌కు షటర్లు నిర్మించిన అక్రమణలను కూల్చివేశమన్నారు. మల్కారంలో చౌరస్తాలో నిర్మించిన అక్రమ గదులను తొలగించి సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధినం చేసుకున్నామని పేర్కోన్నారు. ప్రభుత్వ భూముల్లో



అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని ఎన్ని సార్లు హెచ్చరించిన వినకుండా మళ్లి తిరిగి నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు తొలగించి కబ్జాలకు పాల్పడుతున్న కబ్జాదారుల చిట్టా ఉందని వారిపై కేసులు నమోదు చేసి జైలు పంపుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఉత్తమ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న రమణారెడ్డి

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; విద్య రంగంలో అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోధన అందించిన ఆర్ ఆర్ అపోలో మెడికల్ అకాడమీ చైర్మన్ రమణ రెడ్డి ఉత్తమ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. మంగళవారం హైబిజ్ టీవీ , టివీ 5 సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శాంత బయో టెక్ ఎండి వర్రపసాద్ రెడ్డి , మల్లారెడ్డి విశ్వ విద్యా పీఠ్ వైస్ చైర్మన్ డా. సి హెచ్ ప్రీతీ రెడ్డి , భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య చేతుల మీదుగా హై టెక్ సిటీలోని నోవాటెల్ హోటల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమణారెడ్డి అవార్డు అందుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఇదే నూతన ఉత్సహంతో మరింత మంది పేద విద్యార్థులకు మెడికల్ లో సీట్లు సాధించే విధంగా విద్యా భోధన అందిస్తానని తెలిపారు. అతి తక్కువ




ఫీజు కై నాణ్యమైన భోధన అందించడం తమ అకాడమీ ప్రత్యేకత అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో భోదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈవి నర్సింహా రెడ్డి, సెయింట్ గ్రూప్ ఫౌండేషన్ చైర్మన్ బివిఆర్ మోహన్ రెడ్డి , లైఫ్ స్పాన్ మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర రామ్ , మెట్రో ఇండియా, ఇంటర్ కాంటినెంటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ , విజయ క్రాంతి ఎండి చిల్లప్ప గిరి విజయ లు పాల్గొన్నారు.

# పెరుగుతున్న నిఘా నేత్రం..జనం భద్రం

- బాలానగర్ లో సీసీ కెమెరాలతో తగ్గుతున్న నేరాలు
- బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్: బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలిని ఇంటి యజమానులకు సీసీటీవీ అవగాహన కల్పించే సదస్సును బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు నిర్వహించారు. అదేవిధంగా బేతేసదా ప్రార్థన మందిరంలో ఇటీవల ఏర్పాటు చేసినా సీసీటీవీ కెమెరాలను ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ హాజీ మియాతో కలిసి ప్రారంభించారు. ఈ సదస్సుకు అనేక మంది ఇంటి యజమానులు హాజరయ్యారు. ఈ సందర్బం గా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ, ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం అవసరమని ఏసీపీ అన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పి. రవి కృష్ణ, గోపాల్, సత్యపాల్, కిషోర్ కుమార్, నయీమ్, పరంజ్యోతి, బెంజమిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా

# మౌలిక వసతులు కల్పిస్తాం

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద విద్యుత్ సౌకర్యంతో పాటు మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి జిహెచ్ఎంసి వ్యాప్తంగా 149 అర్జీలు

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి)ప్రజావాణిలో వచ్చిన వినతులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కారించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజలనుండి జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో కలిసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం పై అధికారులు చొరవ చూపాలన్నారు.ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 4 విన్నపాలు రాగా,సత్వర పరిష్కారం కోసం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 44 అర్జీలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 10, ఇంజనీరింగ్ ( మెయింటెనెన్స్) విభాగానికి 7, ఎఫ్ ఏ సెక్షన్ కు 5, శానిటేషన్ విభాగానికి 3, ట్యాక్స్ , హెల్త్, అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్, ఎలక్ట్రికల్, యు బి డి విభాగాలకు 2 ఫిర్యాదుల చొప్పున, ఎంటమాలజీ, లేక్స్, అడ్వర్టైజ్మెంట్స్, ఐటీ, స్పోర్ట్స్, విజిలెన్స్, ఎస్టేట్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి.జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 105 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 50, సికింద్రాబాద్ జోన్ లో 12, శేరిలింగంపల్లి జోన్ లో 18, చార్మినార్ జోన్ లో 7, ఎల్బీనగర్ జోన్ లో 13, ఖైరతాబాద్ జోన్ లో 5 ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, యాదగిరి రావు, వేణుగోపాల్ రెడ్డి, అడిషనల్ సి.సి.పి గంగాధర్, యు బి డి డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎల్ఈవో రాములు నాయక్, (ఎస్ ఎన్ డి పి) డిప్యూటీ సి ఇ వెంకటేశ్వరరావు,వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతం

● అధికార పార్టీ ఈ నియోజక వర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి ● నన్ను 50వేల మెజారిటీతో గెలిపించారు ప్రజలు
● ప్రజాప్రతినిధిగా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తా ● అభివృద్ధి విషయంలో ఎన్ని ఆటంకాలు సృష్టించిన వెనకడుగు వేయను
● అభివృద్ధి విషయంలో రాజకీయాలు వద్దు ●విలేకరుల సమావేశం ఎమ్మెల్యే మర్రి మనోగతాన్ని విప్పి చెప్పిన మర్రి రాజ శేఖర్ రెడ్డి




ఆల్వాల్, మేజర్ న్యూస్ : వెనుకబడిన నియోజక వర్గం అభివృ్ధికి అధికారం పార్టీ ప్రభుత్వం వివక్ష చూపకుండా సహకరించాలి అని మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయం లో పాత్రికేయులతో ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన ఇష్టగోష్టిగా తన మనోగతాన్ని విప్పి చెప్పారు. నన్ను ప్రజలు మల్కాజ్గిరి శాసన సభ బి ఆర్ ఎస్. ఎం ఎల్. ఏ. గా 50వేళా మెజారిటి తో గెలిపించారని, వాటి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాసక్షేత్రం లో ప్రజా ఒరేతినిధిగా వారి సమస్యల పరిష్కరించే విషయం ఎన్ని ఇబ్బందులు, ఎన్ని అవమానాలైన భరిస్తానన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం అన్ని నియోజక వర్గాల్లోకెళ్ళా వెనుకబడివుందని, ఇప్పటికి కొన్ని ప్రాంతాల్లో మట్టి రోడ్లు,మురుగునిటీ వ్యవస్థ అస్తవ్యంగా ఉందని అన్నారు. దానినిగాడిన పెట్టాలానుకోవడం తప్పా అని ప్రశ్నించారు..నియోజక వర్గం లోని అనేక కాలనీ ల్లో దోమలనివారణకు ఫోగింగ్ చేస్తున్నామని, ప్రతిరోజూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెబుతున్న జి. హెచ్. ఎం. సి.., వారం లో కనీసం రెండుసార్లుకూడా ఆ పని చెయ్యడం లేదని తెలిపాసారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు ఎటువెళ్తున్నాయని అడుగుతున్నానాన్నారు. తాళావూణే సంద్రం త్రాగెందుకు నీళ్ల లేవు అనే నన్నుది ని డికి సర్పదా కౌకూరు రాజీవ గృ్హక ల్ప పరిస్థితి ఉండన్నారు. ఈ క్కడ మంచినీటి సరఫరా కు రిజర్వాయర్ ద్వారా నిరందించవలసి వున్నా, ఎవరో ఒక వ్యక్తి నీటిని అమ్ముకునేందుకు సహకరిస్తుంది నీటిని సరఫరా చెయ్యలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్వాల్ పలు కాలనీల్లో నీరు లేక, విద్యుతతూ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. లో కరెంతో తో బాధపడుతున్నారన్నారు. వి ద్యుత్తు విషయం లో రాష్ట్ర మంత్రిని కలసి పరిస్థిని వివరించానని అన్నారు.70 ట్రాన్స్ఫార్మర్లను మంజూరి చేశారణి తెలిపారు.ఆల్వాల్ ప్రాంతం అక్రమ కట్టదాలకు నిలయంగా మారిందని, ఒక్క పిర్యాదుపై కూడా స్పందించలేదు, అక్రమ కట్టాడాలను కూల్చేవయడం లేదంటే ఏమి. జరుగు తున్నాడశారు. ఆల్వాల్ ప్రాంతం లో సబ్ రిజిస్ట్రార్ కార్యాసలయం, కావాలని, ఫైర్ స్టేషన్ కావాలని, పాలు అభివృ్ఎదఫిపనులకు నిధులు కేటాయించవలసిన ప్రభుత్వం వెంటనే మంజూరి చేయాలని కోరారు. అధికారులు ప్రోటోకాల్ సహితం పాటించకుండా, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అయినా కూడా బాధ లేదని అన్నారు.అభివృ్ఎద్ధి విషయం లో రాజకీయాలువసరమా అంటూ అడిగారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా మీ పాత్రికేయులు సమస్యలను ప్రభత్వం దృ్ఎష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ఒక యాప్ వికాస్ నీతి ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి. ఆర్. ఎస్. కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులలో నాణ్యత పాటించాలి : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీసీ రోడ్ పనులలో నాణ్యత పాటించాని, నాణ్యతలో ఎక్కడ రాజీపడే ప్రసక్తే లేదని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్కు సూచించారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో కేకేఎం ఫేస్-1 నుంచి ఫేస్-5 వరకు రూ.1కోటి 20లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్ పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేదని, సీసీ రోడ్లు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అవకతవకలు జరిగితే సహించేది లేదని స్పష్టంగా కాంట్రాక్టర్ కు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మునిసిపల్ అధికారులు డీఈ వసంత, దాసయ్య, ఏఈ ప్రవీణ్, ఇంజినర్ శివ, ఫీల్డ్



అసిస్టెంట్ ప్రసాద్, సత్యం వ్యాలీ, సత్యం హైట్స్ , జయ దీపిక అపార్ట్మెంట్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు - వేల గొంతులు మహా ప్రదర్శనకు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల పూర్తి మద్దతు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై చేపట్టిన లక్ష డప్పులు - వేల గొంతులు మహా ప్రదర్శనకు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల పూర్తి మద్దతు ఉంటుందని కౌలు కళాకారులు హామీ ఇచ్చారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన లక్షల డప్పులు - వేల గొంతులు మద్దతు సభకు మందకృ్ఎష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ మాది ఉపకులాల గురించి జరుగుతున్న పోరాటం చివరి దశకు వచ్చిందని, కమిటీలన్ని అనుకూలంగా ఉన్న, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కానీ సోదరులు అడ్డుపడడం పద్ధతి కాదని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాదిగ జాతి చేస్తున్న ఈ ఉద్యమానికి కళాకారులు మద్దతు తెలుపడం హర్శించదగ్గ విషయమని అన్నారు. గత పది సంవత్సరాలుగా అనుమొజు వెంకటేష్ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చేస్తున్న కళాకారుల ఉద్యమానికి నా మద్దతు పూర్తిగా ఉంటుందని మందకృ్ఎష్ణ మాదిగ మద్దతు తెలియజేశారు. కళాకారుల హక్కుల సాధనకై ఉద్యోగాలు వచ్చేలా తాను సీఎంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఉద్యమం అన్నప్పుడు చాలా రకాల పరిణామాలు ఉంటాయని వాటిని సర్దుకొని ముందుకు నడవాలని ఆయన హితువు పలికారు. మాదిగ, మాదిగ ఉప కులాల హక్కుల సాధనకై చేస్తూన్న ఉద్యమానికి కళాకారుల పూర్తి మద్దత్తు ఉంటుందని, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనువోజు వెంకటేశం అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై కొనసాగు తున్న ఈ మహోద్యమానికి కృ్ఎష్ణన్న వెంబడి సాగుతామని, మా కళాకారుల ఉద్యమానికి మద్దత్తు ఇస్తున్నందుకు ధన్యవాదములు అని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నకిరకంటి కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డా. పృ్ఎథ్విరాజ్ యాదవ్, వెంకటేష్ నేత, దండోరా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు యన్. వై అశోక్, అంతడువుల నాగరాజు, మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, పాటమ్మ రాంబాబు, మాట్లా తిరుపతి, చంద్రశేఖర్, మురళి, కళాకారుల సంఘం నేతలు, గణేష్, చిరంజీవి, సైదులు, రాచకొండ రమేష్, రమా, ఫకృ్ఎద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ఫూలే సేవలు ఆదర్శనీయం

హయత్ నగర్, మేజర్ న్యూస్: సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యా వదాన్యులు నక్క శ్రీనివాస్యాదవ్ మహిళా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయి ఫూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వానికి కృ్ఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేశ్బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలే చిరస్మరణీయ సేవలను కొనియాడారు. అనంతరం హిందీ విభాగాధిపతి డాక్టర్ అపర్ణాచతుర్వేది మాట్లాడుతూ మహిళా అభ్యుదయానికి, మహిళా సాధికారతకు సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో న్యాక్ కోఆర్డినేటర్ వి. ఇందిర, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

## రమేష్ బిదురిని సస్పెండ్ చేయాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ విదురిని వెంటనే బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీపై రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయని, బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చని అన్నారు. నాడు ఇందిరాగాంధీ హయాంలో గాని, రాజీవ్ గాంధీ హయాంలో గానీ వైయస్సార్ హయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి కేంద్ర మంత్రి, ఎంపీ ఎమ్మెల్యేలను తెలంగాణ రాష్ట్రంలో రోడ్లపై తిరగనివ్వనని హెచ్చరించారు.

## డ్రైనేజీ సమస్యకు చెక్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఏండ్ల నాటి డ్రెయినేజీ సమస్యకు చెక్ పడనున్నదని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం కార్పొరేటర్ మాట్లాడుతూ గణేష్ నగర్, సాయినాథ్ కాలనీ, మల్లిఖార్జున నగర్ కాలనీ, ఆగమయ్య నగర్ కాలనీలకు సంబందించిన 6నెలల నుండి ఆర్ అండ్ బీ అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో నిలిచిపోయాయి. కానీ, అధికారులను కలిసి సమస్య పరిష్కరించాలని కోరామని, వారి సహకారంతో డ్రైనేజీ పనులు మొదలైయ్యాయని మెయిన్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్, షాపులకు కూడా డ్రైనేజ్ సమస్య తీరుతుందని దాదావు 25 సంవత్సరాల సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

# పారిశుద్ధ్య నిర్వహణ,స్థానిక సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలి

## జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**చందానగర్, మియాపూర్, శేర్లింగంపల్లి డివిజన్ లలో పలు ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించిన మేయర్**

**స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**

**శానిటేషన్ నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి సారించామని, జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని వార్డులలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు, ఆ దిశగా అధికారులు పనిచేయాలని మేయర్ సూచించారు. మంగళవారం మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి వార్డుల్లోని పలు ప్రాంతాల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శాసన సభ్యులు అరికపూడి గాంధీ, ఆయా వార్డు మెంబర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలను సమీక్షించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మియాపూర్ వార్డ్ లో మక్త పెదకుడి చెరువు, ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో పటేల్ చెరువు ఔట్లెట్ ను,చందానగర్ వార్డ్ లో మియాపూర్ పోలీస్ స్టేషన్ లైన్, భవానీపురం నాలా, శేరిలింగంపల్లి వార్డ్ లో లింగంపల్లి రైల్వే స్టేషన్ ఆర్.యు.బి.,లింగంపల్లి కూరగాయల మార్కెట్, గోపి చెరువులను తనిఖీ చేశారు. నల్లగండ్ల జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ కు సంబంధించి పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా మేయర్ జిహెచ్ఎంసి మెమోరీ గార్డెన్ పార్క్ వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసి వచ్చే నెలలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మక్త పెద్ద కుడి చెరువు చెత్తతో కూడి వ్యర్థాలు తొలగించక పోవడం తో అపరిశుభ్రంగా ఉండడంపై రాంకీ సంస్థ నిర్వాహకులపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా చెరువు వద్ద సి అండ్ డి వేస్ట్ అక్కడే వేసి ఉండడం, దోమలు విజృంభిస్తూ, పారిశుద్ధ్య నిర్వహణ సవ్యంగా లేకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, చెరువులో చెత్త వేయకుండా చూడాలని, అక్కడే ఉన్న సి అండ్ డి వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. లింక్ రోడ్డు ప్రమాదకరంగా ఉందని, వెంటనే రోడ్డు మరమ్మతులకు మంజూరి తీసుకుని ఐదు వందల మీటర్ల వరకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సి ఈ భాస్కర్ రెడ్డికి సూచించారు. జోనల్ కమిషనర్ కు ఆదేశాలు జారి చేసారు.చందానగర్ లోని విశ్వేశ్వర కాలనీలో మురుగునీరు రోడ్డు పై ప్రవహిస్తుండటం, రోడ్లు పాడైపోయి, శానిటేషన్ నిర్వహణ బాగా లేకపోవడం గమనించిన మేయర్ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక కార్పొరేటర్, ప్రజలు పటేల్ చెరువు/భవానీ పురం నాలాకు బాక్స్ డ్రెయిన్స్ కట్టాలని పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరగా వెంటనే ఆయా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు .శానిటేషన్ నిర్వహణ మెరుగు పడేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు మేయర్ ఆదేశించారు. శేరిలింగంపల్లి డివిజన్ లో లింగంపల్లి కూరగాయల మార్కెట్ లో షెడ్డుల మరమ్మత్తుల కు సంబంధించి ఎస్టిమేషన్ వేసి తక్షణమే పనులు చేపట్టాలని సీఈ భాస్కర్ రెడ్డి కి ఆదేశించారు .కూరగాయల మార్కెట్లో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగు పర్చడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్వాహకులను కోరారు.లింగంపల్లి ఆర్.యు.బి.,గోపి చెరువు నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, చెరువుల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గోపి చెరువు పరిసరాల్లో చెత్తను తొలగించి నీటి నిర్వహణ మెరుగుపరచాలని మేయర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో ప్రజలు తమ సమస్యలను మేయర్కు నేరుగా తెలియజేసి, సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కోరారు. స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడానికే అధికారులతో కలిసి నేరుగా పరిశీలిస్తున్నట్లు మేయర్ వారికి వివరించారు.ఆమె స్పందనకు ఆయా వార్డుల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల, శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, రఘు ప్రసాద్, పంకజ, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సి ఈ కోటేశ్వరరావు, సి ఈ భాస్కర్ రెడ్డి, జిహెచ్ఎంసి వివిధ విభాగాల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఐఐఎం ముంబాయి, టాలెంట్స్ప్రింట్ భాగస్వామ్యంలో ఫైనాన్షియల్ ఎకనామిక్స్ పీజీ డిప్లొమా ప్రోగ్రామ్ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 2025: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ముంబాయి, టాలెంట్స్ప్రింట్ భాగస్వామ్యంతో పీజీ డిప్లొమా ఇన్ ఫైనాన్షియల్ ఎకనామిక్స్ అండ్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ను ప్రవేశపెట్టింది. ఇది ప్రొఫెషనల్స్కు ఆధునిక ఆర్థిక నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. ఈ ప్రోగ్రామ్లో ప్రవేశాల కోసం 2025 జనవరి 12న ఐఎంఏటీ రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్, ఎకనామిక్స్, కామర్స్ వంటి విభాగాల్లో కనీసం 50 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ కలిగిన వారు అర్హులు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 15 సంవత్సరాల అనుభవం కలిగినవారికి రాత పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుంది. ఈ ప్రోగ్రామ్ 45 క్రెడిట్లతో రూపొందించబడింది, ఇందులో అకౌంటింగ్, ఇన్వెస్ట్మెంట్, బిహేవియరల్ ఫైనాన్స్ వంటి పాఠ్యాంశాలు ఉన్నాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఈ ప్రోగ్రామ్కు నాలెడ్జ్ పార్టనర్గా వ్యవహరిస్తుంది. ఆన్లైన్, ఆన్-క్యాంపస్ ఫార్మాట్లో అందించబడే ఈ కోర్సు ప్రాక్టికల్ అనుభవం, అకడమిక్ నైపుణ్యాలను కలగలిపి ప్రొఫెషనల్స్కు ఆర్థిక మార్కెట్లలో రాణించేందుకు సహాయపడుతుంది. ఐఐఎం ముంబాయి డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ తివారీ మాట్లాడుతూ, ఈ ప్రోగ్రామ్ ద్వారా ప్రాక్టికల్ అనుభవంతో పాటు ప్రపంచ స్థాయి విద్య అందిస్తున్నామన్నారు. మరింత సమాచారం కోసం.. ను సందర్శించండి.

# తెలంగాణ కాంగ్రెస్ నాయకులారా ఖబడ్దార్

- **ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి**
- **బిజెపి ఆఫీస్ పై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలి**
- **బిజెపి తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సెల్ ఇంచార్జ్ మోమిన్ షబానా**

హైదరాబాద్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ నాయకులారా ఖబర్దార్ అని తెలంగాణ బిజెపి మైనార్టీ మోర్చా ఇంచార్జ్ మోమిన్ షబానా అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన విషయాన్ని ఆమె ఖండించారు. కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను తక్కువగా అంచనా వేస్తున్నారని అన్నారు. సిద్ధాంతాల కోసం కట్టుబడి పని చేసే భారతీయ జనతా పార్టీ సైనికులు ఆగ్రహిస్తే ఈ దేశ వ్యతిరేకులకు స్థానమే ఉండదు అన్నారు. ఎదుటివారిని గౌరవించే భారతీయ జనతా పార్టీ కన్నెర్ర చేస్తే మీలాంటి వారికి మూలాలే ఉండవని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాడ్లు, కర్రలతో బిజెపి కార్యాలయానికి వస్తున్నారనే సమాచారం తెలిసినా, దాడికి పాల్పడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం దారుణమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకే పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మోమిన్ షబానా మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు పాల్పడటం ప్రమాదకరమన్నారు. ఇలాంటి రాజకీయాలకు బిజెపి పూర్తి వ్యతిరేకమని తెలిపారు. బిజెపి కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. ఈ దాడులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పూర్తిబాధ్యత వహించాలని ఆమె హెచ్చరించారు. ఇప్పటికైనా దాడికి పాల్పడిన వారిని గుర్తించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు దిగడం ఏమాత్రం సరికాదని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించలేక, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రభుత్వ అసమర్థ వైఖరిని, మోసపూరిత విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పోరాటం చేస్తున్న కారణంగానే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు తెగబడుతున్నారని




ఆరోపించారు. హింసాత్మక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ రాజకీయ సమాధికి గోతులు తవ్వుకున్నట్లేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు, దౌడులు, దౌర్జన్యాలకు బీజేపీ కార్యకర్తలు భయపడరనేది గుర్తుపెట్టుకోవాలని షబానా హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు బిజెపి మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని మోమిన్ షబానా స్పష్టం చేశారు.

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్(టి పి ఏ) యొక్క 2025 నూతన డైరీ ని, క్యాలెండర్ ని మంగళవారం ప్రముఖ సంఘసంస్కర్త, విద్యాసేవ రత్న బిరుదాంకితుడు నక్క శ్రీనివాస్ యాదవ్, హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు ఆవిష్కరించారు. హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం ప్రస్తుత సమాజంలో ఎంతో ఆవశ్యకమైనదని, ప్రతి పాఠశాలలో, కళాశాలలో మానసిక నిపుణులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రిన్సిపల్ డా. సురేష్ బాబు రాష్ట్ర, జాతీయ స్థాయి లో సైకాలజిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేయాలని, సైకాలజిస్టుల అందరికీ గుర్తింపు లు అందజేస్తే మనసు ఆరోగ్యం ఇంకా మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్రంలో అతిపెద్ద సైకాలజిస్ట్ అసోసియేషన్ అని, దాని అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రామచందర్ గారు సైకాలజీ రంగ అభివృద్ధికి, సైకాలజిస్ట్ ల వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ లు డాక్టర్ బకరామ్ నరసింహ,వి. గీత, డాక్టర్ ఇందిరా, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ రమాదేవి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## 134 డివిజన్లో సిసి రోడ్లు గతంలో మైనంపల్లి

**ఆల్వాల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో ప్రారంబమైన సి. సి. రోడ్డు పనులు**




ఆల్వాల్, మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి నియోజక వర్గ శాసన సభ్యునిగా ఉన్న హనుమంతరావు ఆయాంలో 70 లక్షలు ల వయ్యం తో 134,డివిజన్ లో శ్రీ బేకరీ వెనుక శ్రీనివాస్ నగర్ లో సి. సి. రోడ్డు మంజూరి కాగానే అప్పట్లో పనులకు మైనం పల్లి శంకుస్థాపన చెయ్యడం జరిగింది ఎన్నికల కోడ్ రావడం తో పనుల్లో జాప్యం జరిగింది, ప్రస్తుతం మైనం పల్లి చొరవతో తిరిగి ఆ పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకుల పర్యవేక్షణ లో ప్రారంభమైనవి. అవసరమైన కాలనీలో లేవల్స్ కూడా పూర్తిగా చెక్ చేసుకోమని మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు యి కార్యక్రమం లో ఆల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి గారు మరి మాజీ కౌన్సిలర్ సూర్య కిరణ్ గారు రాజసింహారెడ్డి నాగేశ్వరరావు కేబుల్ శేఖర్ మరి కాలనీ సెక్రటరీ బలవంత రెడ్డి ప్రవీణ్ కుమార్ మధు అందరూ నాయకులు కాలనీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

హయత్ నగర్, మేజర్ న్యూస్: అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం హయత్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దఅంబర్ పేట టాటా సర్వీసింగ్ వెనకాల ఉన్న ఏషియన్ రెడ్డికి చెందిన ఒక రూమ్ లో రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న సమాచారంతో ఆ ఇంటి పైన రైడ్ చేశారు. దీంతో 40 బస్తాల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. ఆ బియ్యాన్ని పవర్ సంతోష్ నాయక్, పవర్ నెహ్రూ కలిసి చుట్టుపక్కల కాలనీల్లో తక్కువ ధరకు సేకరించి, ఎక్కువ ధరకు విక్రయించేందుకు నిల్వ ఉంచారు. రైడ్లో పట్టుబడడంతో రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.




ఆల్వాల్ : ఆల్వాల్, టీం సాయి కుమార్ జన్మదిన వేడుకల్లో మల్కాజ్గిరి నియోజక వర్గ శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆల్వాల్ కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బి. ఆర్. ఎస్. నాయకులు డోలి రమేష్ తదితరులతో సాయి ని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ సర్కార్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధిపనులు
- కార్ రేస్ ఫార్ములా కేసులో చట్టం తనపని తాను చేస్తుంది
- టైమ్స్ ఆసుపత్రిని సెప్టెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో నిర్మిస్తున్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్ ) ఆసుపత్రి నిర్మాణ పనులను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కంటోన్మెంట్ శాసన సభ్యులు గణేష్ రోడ్లు భవనాలు ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ లతో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజారోగ్యానికి కట్టుబడి ఉండనై రాష్ట్రం నిర్మాణ దశలో ఉన్న నాలుగు కిమ్స్ ఆసుపత్రులను వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతు ందన్నారు. ఈ మేరకు ఆయన ఆర్ బి అధికారులకు ఆదేశించారు. ఆగస్టు నాటికి పూర్తి స్థాయిలో ఆసుపత్రి నిర్మాణం పూర్తికావాలని స్టేంబర్ లో ఆసుపత్రి ప్రారంభించాడానికి అన్ని చర్యలు చేపట్టాలని కాంట్రాక్టరకు సూచించారు. ఎన్నికల కోడ్ కారణం ఆసుపత్రుల నిర్మాణం లో కొంత జాప్యం జరిగిందని ఆ తర్వాత ముఖ్యమంత్రి ప్రత్యేక ద్రుష్టి సారించి పనులను వేగవంతం చెయ్యడం జరిగిందన్నారు. ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృాఎష్టిలో పెట్టుకొని రాష్ట్రం లో నాలుగు టిమ్స్ ఆసుపత్రులను త్వరిత గతిన పూర్తి చేయాలానే దృాఎదా సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. హైదరాబాద్ నగర అభివృాఎద్ధి కాంగ్రెస్ హయామ్ లోనే జరిగిందని, కాంగ్రెస్ ఓ్రభుత్వం హయామ్ లోనే దివంగత మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108,అబులెన్సులను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేట్ వైద్యం నాకు నోచుకోని నిరుపేద కుటుంబాలవారికి వ్యాధిభారిన పడినప్పుడు వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు ఎల్. ఒ. సి. ద్వారా మూడు లక్షలవరకు ఓ్రభుత్వం భరోసా ఇచ్చి వైద్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనాన్నారు. ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారం జరిగిన అవినీతి పై ఎ. సి. బి., ఈ. డి. లు విచారణ జరుపనున్నాయని, గత ప్రభుత్వం అనేక అక్రమాలకు, అవినీతికి పెట్టింది పెరన్నారు. తప్పులు రుజువైతే శిక్ష తప్పదనన్నాడు ప్రజలకు అందుబాటులోకి వీలైనంత త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. వరంగల్ నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రి పనులు కూడా పూర్తి కావచ్చాయాని తెలిపారు. ఆసుపత్రి నిరమానం ఔర్తి చేసి అన్ని హెన్నగులతో నైవుణలైన ఆయా విభాగాల వైద్యలను ఏర్పాటుచేసి ప్రజలకి జిల్లా చుట్టూ ప్రక్కన వున్నా ప్రజలకు కార్పొరేట్వైద్యనికి దిటుగా వైద్యన్ని అందిస్తామని వివరించాటు. గతం లో కుటుంబ పాలన కొనసాగిందని, ప్రస్తుతం రాష్ట్రం లో పారదర్శకమైన ప్రజా పాలబా కొనసాగుతుందన్నారు. కార్యక్రమం లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో సత్తా చాటిన అథ్లెటిక్ మైలవరపు భవాని



గండిపేట్, మేజర్న్యూస్ : రాష్ట్ర స్థాయిలో పరుగుపందెంలో తన వంతుగా ప్రతిభ కనబరుస్తున్నానని మైలవరపు భవానీ అన్నారు. రాష్ట్ర జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ హైదరాబాద్లోని జీఎంసీ బలయోగి స్టేడియంలో జరిగింది. ఈ పోటీల్లో ఒక కాంస్య పతకం, 2 సిల్వర్ మెడల్స్లను 5 కే రన్, 400 మీటర్ల పరుగు, 800 మీటర్ల పరుగు పందెంలో సాధించినట్లు తెలిపారు. మైలవరపు భవాని మాట్లాడుతూ.. ఇదే ఉత్సాహంతో మరిన్ని పోటీల్లో పాల్గొంటానని తెలిపారు. తనను ప్రోత్సహిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## నార్సింగిలో మార్కెట్ కమిటీ సమావేశం



గండిపేట్, మేజర్న్యూస్ : నార్సింగి మార్కెట్ అభివృద్ధికి నూతన కమిటీ అన్ని విధాలుగా కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్ వేణుగౌడ్, వైస్ చైర్మెన్ దశరథ్ యాదవ్ అన్నారు. సోమవారం మార్కెట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మాణం చేశారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ మౌలిక వసతులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తలారి ప్రేమ్ కుమార్, మల్లేష్ యాదవ్, కుమార్, సాదిక్, బాలరాజ్, లక్ష్మి శ్రీ, ధర్మపురి నర్సింహ్మా, రాజు, శ్రీకాంత్గౌడ్, నార్సింగి మున్సిపల్ చైర్మెన్ నాగపూర్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం నూతన కమిటీ ఎన్నిక



జల్ పల్లి, మేజర్ న్యూస్ : శ్రీరామ కాలనీ సగర సంఘం నూతన కమిటీని రంగారెడ్డి జిల్లా సగర సంఘం అధ్యక్షులు మర్క సతీష్ సగర, సంఘం సభ్యులు కలిసి ఎన్నుకున్నారు. ఆదివారం శ్రీరామ కాలనీ సగర సంఘం ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సంఘం పెద్దలు యువకులతో చర్చలు జరిపి ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ప్రకటించారు. అనంతరం సగర సంఘం నూతన క్యాలెండర్ ను ప్రారంభించారు. సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆవుల బీచుపల్లి సగర, ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి లింగస్వామి సగర, కోశాధికారి చీరల నాగరాజు సగర, హరి సగర నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. సగరసంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్ సగర, కోశాధికారి నగరాల నారాయణ సగర, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు చింతల రవి సగర, ప్రధాన కార్యదర్శి మోడల సాయికుమార్ సగర, సగర కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహేశ్వరం అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి: దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ మహేశ్వరం నియోజకవర్గం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పలు కార్పొరేషన్లకు రూ.153 కోట్లకు పైగా నిధులు విడుదల చేయడంతో సోమవారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డితో కలిసి సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. టిఆర్ఎస్ హయాంలో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఫోర్త్ సిటీ పట్టణ అభివృద్ధికి కలుపుకొని 4 వేల కోట్లకు పైగా ఒక్క ఏడాదిలోని మహేశ్వరం నియోజకవర్గానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- అలనాటి జ్ఞాపకాలను నెమరువేస్తూ
- కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



కుషాయిగూడ, మేజర్ న్యూస్: చల్లపల్లి డివిజన్ పరిధిలో కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి మాజీ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బాపురెడ్డి లతోపాటు విద్యార్థినీ విద్యార్థులు మహేష్, చారి, చంద్రం, అంజి, మానస, జయలక్ష్మి, కనకతార, జ్యోతి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మెల కార్యక్రమాన్ని హాజరై నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్తో జల్పల్లి కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ :మహేశ్వరం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయించడంతో సోమవారం తుక్కుగూడలోని కేఎల్ఆర్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించిన కేఎల్ఆర్. ఈ కార్యక్రమానికి జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, బుడుమల యాదగిరి, శంషుద్దీన్, ఇక్బాల్ ఖలీఫా, మన్న రవికుమార్, నవీన్ గౌడ్, సయ్యద్ నవాజ్ తదితరులు పాల్గొని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.